ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 11.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 201 పేజీలు:10 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



రెండో టెస్టులోనూ దూకుడుగా ఆడుతున్న భారత్ 10



స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జారీ చేసిన జీఓపై, ఎన్నికల నోటిఫికేషన్‌పైనా హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయనిపుణులతో చర్చించి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. దీనిపై ఇటు కాంగ్రెస్ పార్టీ పెద్దలతో, అటు న్యాయనిపుణుల సలహాతో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా నేడో, రేపో ప్రభుత్వం, పార్టీ పరంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ కోటాకు వ్యతిరేకమంటూ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు.

42 శాతం కోటా ఇచ్చి తీరాలి

'స్థానిక' ఎన్నికలూ జరపాలి.. ఎలా చేయాలో సర్కారు మల్లగుల్లాలు

- న్యాయ నిపుణులతో చర్చించాకే నిర్ణయం
- హైకోర్టు స్టే మీద సుప్రీంకోర్టుకు వెళ్లాలా!
- గవర్నర్, రాష్ట్రపతి అనుమతికి వేచి ఉండాలా!
- పార్టీ పరంగా బీసీ కోటా అమలు చేయాలా!
- భవిష్యత్ కార్యాచరణపై ప్రభుత్వం మథనం
- ఏదేమైనా చివరి వరకూ పోరాడేందుకే మొగ్గు
- రెండు, మూడు రోజులలో స్పష్టత వచ్చే చాన్స్
- బీసీ సంఘాలు చేసే ఆందోళనలకు సంఘీభావం
- మేధావులు, నిపుణులతో సీఎం రేవంత్ చర్చలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 10: స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు మీద హైకోర్టు ఇచ్చిన స్టేపై రేవంత్ రెడ్డి సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. హైకోర్టు ఆదేశాలపై ఎలా ముందుకెల్లాలనేఅంశంపై కాంగ్రెస్ పార్టీ న్యాయ నిపుణులతో చర్చలు కొనసాగిస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లాలా? లేక గవర్నర్, రాష్ట్రపతి బిల్లులు ఆమోదించే గడువు వరకు వేచి ఉండాలా! పార్టీ పరంగా 42 శాతం బీసీలకు టికెట్లు ఇవ్వాలా అన్న అంశాల గురించి విస్తృతంగా చర్చిస్తోంది. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకే ప్రభుత్వం మొగ్గుచూపుతోంది. సుప్రీంకోర్టుకు వెళ్లడమే ఉత్తమమని ఎక్కువ మంది అభిప్రాయ పడుతున్నట్లు తెలిసింది. హైకోర్టు ఉత్తర్వులపై న్యాయ నిపుణులతో లోతుగా చర్చించిన తర్వాతనే భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్లు ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. బీసీల రిజర్వేషన్ కోసం న్యాయపరంగా వెనక్కి తగ్గినట్లు కనిపించకుండా

..:: మిగతా 2లో



14న తెలంగాణ బంద్

30 బీసీ సంఘాల పిలుపు

బీసీ కోటాపై హైకోర్టు స్టేకు నిరసన

- నోటికాడికొచ్చిన ముద్ద లాక్కున్నారు
- బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు
- కోర్టులు కూడా న్యాయం చేయడం లేదు
- ధర్మాసనం విస్తృతంగా చర్చిస్తే బాగుండేది
- నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలు ఆపుతారా!
- ప్రతిసారీ రిజర్వేషన్ ను అడ్డుకుంటున్నారు
- సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్10: బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్టేను నిరసిస్తూ ఈ నెల 14న బీసీల రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో మండలి విపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు 30 మంది బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడాన్ని తాము తీవ్రంగా

..:: మిగతా 2లో



అయోధ్య సమీపంలో భారీ పేలుడు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య సమీపంలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. పగ్లాబారీ గ్రామంలో జరిగిన ఈ పేలుడు దాటికి ఇండ్లు కుప్పకూలి ఐదుగురు మృతి చెందారు. పలువురు గాయపడడంతో ఆస్పత్రులకు తరలించారు.

9



జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదాను పునరుద్ధరించండి

జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పందన తెలియజేయాలంటూ నాలుగు వారాల గడువు ఇచ్చింది.

9

తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో 'రియల్'



- పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు
- నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో ప్రారంభం
- షోలో ఆకట్టుకున్న పర్యాటక శాఖ స్టాల్

..:: 3లో

అలక వీడిన అంజన్ కుమార్‌యాదవ్

- బుజ్జగించిన మీనాక్షి, పొన్నం, వివేక్
- ముందు ముందు అవకాశాలుంటాయని హామీ
- అంజన్ కుమార్ హైదరాబాద్ లో పార్టీకి పెద్ద దిక్కు
- అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం
- భేటీ అనంతరం మీడియాతో పొన్నం ప్రభాకర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్10 : జూబ్లీహిల్స్ టికెట్ రాకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను బుజ్జగించేందుకు టీపీసీసీ నేతలు రంగంలోకి దిగారు. శుక్రవారం

..:: మిగతా 2లో





కుప్పలుగా కరెన్సీ: కిలోల కొద్దీ నగలు

పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజినీర్ సంపద చూసి అధికారులు షాకయ్యారు. లోకాయుక్త అధికారులు ఆయన ఇండ్లలో సోదాలకు వెళ్లగా, కుప్పలు కుప్పలుగా కరెన్సీ కట్టలు కిలోల కొద్దీ నగలు కనిపించాయి.

9



మా దగ్గర 'ఉగ్రవాదం' చెల్లదు

- అలాంటి సంస్థలను నిర్మూలించాం
- ఇప్పుడు మా వద్ద టెర్రరిస్టులు లేరు
- పాకిస్తాన్ కూడా శాంతి మార్గాన్ని అనుసరించాలి
- అఫ్గాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబరు 10: అఫ్గానిస్తాన్ భూభాగం నుంచి ఉగ్రవాద కార్యకలాపాలను అనుమతించేది లేదని ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ స్పష్టం చేశారు. గత నాలుగేళ్లలో తమ భూభాగం నుంచి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను నిర్మూలించామని చెప్పారు. తమ పొరుగు దేశం పాకిస్తాన్ కూడా శాంతి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఆ దేశంతో చర్చలకు కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ

..:: మిగతా 2లో

'మరియా కొరీనా'కు నోబెల్ శాంతి బహుమతి

- ప్రకటించిన నార్వేజియన్ నోబెల్ కమిటీ
- ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం
- వెనిజులాలో ప్రజాదరణ కలిగిన ప్రతిపక్ష నేత
- రెండు దశాబ్దాలుగా నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరు



స్టాక్ హోమ్ (స్వీడన్), అక్టోబర్10: వెనిజులి దేశానికి చెందిన ఉక్కు మహిళ 'మరియా కొరీనా మచాడో'కు ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కింది. ఈ విషయాన్ని నోబెల్ కమిటీ శుక్రవారం తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది. మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు పురస్కారం లభించింది. కాగా

..:: మిగతా 2లో



లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

స్టాక్ మార్కెట్లు వరుసగా శుక్రవారం కూడా లాభాలతో ముగిశాయి. ఫార్మా, బ్యాంకింగ్ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో పాటు ఆటో, ఎనర్జీ షేర్లు కూడా రాణించడంతో సూచీలు లాభపడ్డాయి.

9